# కామ్రేడ్ మండ్ల సుబ్బారెడ్డికి నివాళులు

**మచిలీపట్నం, 24-4-16 :**

అమరుడు, సిపిఐ(ఎం-ఎల్) కేంద్రకమిటి నాయకులు, రైతుకూలీసంఘం(ఆం.ప్ర) సీనియర్ నాయకులు కా॥మండ్ల సుబ్బారెడ్డి వర్థంతి సందర్భంగా 24-4-2016న సిపిఐ(ఎం-ఎల్) ఆధ్వర్యంలో మచిలీపట్నం అరుణోదయకాలనీలో జరిగిన సభకు కా॥పామర్తి అంజమ్మ అధ్యక్షత వహించారు. సిపిఐ(ఎం-ఎల్) జిల్లా నాయకులు కా॥ యద్దనపూడి సోని కా॥ ఎం.ఎస్. స్మారకస్థూపం వద్ద ఎర్రజెండాను ఆవిష్కరించారు. కా॥ అంజమ్మ, కా॥ ఎం.ఎస్. చిత్రపటానికి పూలదండవేసి నివాళులర్పించారు. కా॥ సోని ఈ సందర్భంగా ప్రసంగిస్తూ 'కా॥ ఎం.ఎస్. జీవిత విశేషాలను, ఆ కామ్రేడ్ త్యాగనిరతిని, రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించిన తీరును వివరించారు. కేంద్ర, రాష్ట్ర పాలకులు సామ్రాజ్యవాద దేశాల ప్రధానంగా అమెరికా వ్యాపార, వాణిజ్య ప్రయోజనాలకోసం, అమెరికా ప్రపంచ ఆధిపత్యంలో భాగంగా జరిగిన సైనిక ఒప్పందాన్ని, తీవ్రం అవుతున్న సామ్రాజ్యవాద దోపిడీని సోదాహరణంగా వివరించారు. ఇంకా రైతుకూలీసంఘం(ఆం.ప్ర) జిల్లా సహాయ కార్యదర్శి కా॥ జె. జగన్, ఏఐఎఫ్టియు(న్యూ) నాయకులు కా॥ ముచ్చు సుధాకరరావు - పాలకులు చేపట్టిన ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు. అరుణోదయకాలనీలో కార్మికులు, కష్టజీవులు, మహిళలు ఈ సభలో పాల్గొన్నారు.

oooooo